తేదీ: సెప్టెంబర్ 08, 2017

**రిజర్వ్ బ్యాంక్, ఇండియస్ మర్కెన్టైల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., లక్నో, ఉత్తర్ ప్రదేశ్‌కు జారీ చేసిన నిర్దేశాల గడువు పొడిగింపు**

రిజర్వ్ బ్యాంక్, ఇండియన్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి. లక్నోకు జారీచేసిన నిర్దేశాల కాలపరిమితి మరొక ఆరునెలలపాటు (అనగా, సెప్టెంబర్ 12, 2017 నుండి మార్చ్ 11, 2018 వరకు), సమీక్షకు లోబడి, పొడిగించింది. సదరు బ్యాంకు, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) సబ్-సెక్షన్ (1), సెక్షన్ 35 A క్రింద, జున్ 04, 2014 జారీ చేసిన ఆదేశాలద్వారా, జున్ 12, 2014 తేదీనుండి, నిర్దేశాలకు లోబడి ఉన్నది.

జులై 30, 2014; డిసెంబర్ 08, 2014; జున్ 02, 2015; సెప్టెంబర్ 07, 2015; అక్టోబర్ 19, 2015; డిసెంబర్ 07, 2015; మార్చ్ 04, 2016; సెప్టెంబర్ 02, 2016; నవంబర్ 25, 2016 మరియు మార్చ్ 09, 2017 తేదీలలో జారీ చేసిన ఆదేశాల ద్వారా పైన తెలిపిన నిర్దేశాలలో సవరణలు / నిర్దేశాల కాలపరిమితి పొడిగింపు, చేయబడ్డాయి. చివరిసారిగా సెప్టెంబర్ 11, 2017 వరకు పొడిగించబడ్డ నిర్దేశాల కాలపరిమితి, సెప్టెంబర్ 01, 2017 న జారీచేసిన ఆదేశాల ద్వారా, మరొకసారి, ఆరు నెలల పాటు (అనగా సెప్టెంబర్ 12, 2017 నుండి మార్చ్ 11, 2018 వరకు) సవరణలకు లోబడి, పొడిగించబడినది. సెప్టెంబర్ 01, 2017న జారీచేసిన ఆదేశాల ప్రతి, ప్రజల సమాచారంకోసం, ఇండియన్ మర్కన్టైల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో ప్రదర్శించబడినది.

రిజర్వ్ బ్యాంక్, పైన తెలిపిన సవరణలు చేసినంత మాత్రాన, బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితి మెరుగుపడిందనిగాని / దిగజారిందనిగాని, భావించరాదు. పరిస్థితులననుసరించి, రిజర్వ్ బ్యాంక్, పై ఆదేశాల్లో, సవరణలు చేయవచ్చు.

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2017-2018/683**